



PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్








మంచిర్యాల | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | బుధవారం 9, సెప్టెంబర్ 2026 | సంపుటి :1 సంచిక : 236 | పేజీలు : 8 , వెల.2.00


## అంతిమ విజయం సత్యానిదే

### ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు

### యువత మాత్రం సత్యమార్గంలో ప్రయాణిస్తోంది

### ప్రధాని మోదీ



అసత్యాల ప్రతిధ్వనిని సత్యం జయిస్తుందని ప్రధాని మోదీ తాజాగా వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని వడోదరలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి మాట్లాడారు. అసత్యాల ప్రతిధ్వనుల ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. కానీ భారత దేశ యువత మాత్రం సత్యమార్గంలో ప్రయాణిస్తోందని చెప్పారు. తప్పుదారి పట్టించే వారు ప్రతి చోటా తారసపడుతూనే ఉంటారని అన్నారు. అంతకుముందు ప్రధాని వడోదరలో రూ.20 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.

## స్పీకర్ కంటతడి దృశ్యాలపై రేవంత్ ఆవేదన..

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిశారు. ఈరోజు(మంగళవారం) అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో ప్రసాద్‌ను పరామర్శించారు. నిన్న(సోమవారం) అసెంబ్లీ ఎదుట జరిగిన పరిణామాలపై స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఓదార్చారు. ప్రసాద్‌పై వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఆవరణలో అధికారులపై దాడుల ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మహిళా అధికారుల పట్ల బీఆర్ఎస్ నేతల అనుచిత ప్రవర్తనపై విమర్శలు గుప్పించింది.

- ప్రసాద్‌కు సీఎం, డిప్యూటీ సీఎం పరామర్శ
- బాధ్యులపై తప్పకుండా తగిన చర్యలు
- ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా
- రాజ్యాంగ పదవుల ప్రతిష్ఠ కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం





వార్త 2లో



### పరువునష్టం కేసులో రాహుల్‌కు

## ఎదురుదెబ్బ.. పిటిషన్ కొట్టివేసిన బాంబే కోర్టు

ప్రధాని మోదీపై అనుచిత వాఖ్యలు చేశారన్న ఆరోపణలతో నమోదైన పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి ఎదురుదెబ్బ తగిలింది. పరువునష్టం కేసును కొట్టివేయాలంటూ రాహుల్ వేసిన పిటిషన్‌ను బాంబే హై కోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసుకు సంబంధించిన విచారణ యథావిధిగా కొనసాగనుంది.

2



### కేసీఆర్ ఫాంహౌస్ వద్ద హైటెన్షన్..

## కాంగ్రెస్ శ్రేణుల ముట్టడి యత్నం

: గజ్వేల్ నియోజకవర్గంలోని మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు డప్పు చప్పుళ్లతో ఫాంహౌస్ ముట్టడికి యత్నించారు. దీంతో వారిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎర్రవెల్లి ఫాంహౌస్ వద్ద వెయ్యి డప్పులతో చావు డప్పు కొడతామంటూ కాంగ్రెస్ నేతలు ఇచ్చిన పిలుపుతో పోలీసులు అలర్ట్ అయ్యారు. కేసీఆర్ ఫాంహౌస్ వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. చెక్‌పోస్ట్‌లు పెట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫాంహౌస్‌కు వస్తున్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకుంటున్నారు.

వార్త 2లో



### కేసీఆర్ చావును

## కోరుకుంటున్న సీఎం రేవంత్: వేముల ప్రశాంత్ రెడ్డి

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు.

వార్త 2లో

### బీఆర్ఎస్ దాడిలో గాయపడ్డ మహిళా

## పోలీసులకు మంత్రి సీతక్క పరామర్శ



2

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద నిన్న(సోమవారం) బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులను మంత్రి సీతక్క పరామర్శించారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను మంత్రికి మహిళా పోలీసు అధికారులు వివరించారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసభ్యంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అసభ్యంగా తాకారని.. దానికి సంబంధించిన విజువల్స్ చూపించి.. సీతక్కకు మహిళా పోలీసులు ఫిర్యాదు చేశారు. 'మా డ్యూటీలు మేము చేస్తుంటే టీ షర్టులు విసిరేసి మీది మీదికి వచ్చారు.. విధి నిర్వహణలో మేము చాలా ఇబ్బందులు పడ్డాం' అని మహిళా పోలీసులు వివరించారు.



### బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై

## ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే ఆలోచన మాకు లేదు: స్పీకర్



2

### స్పీకర్‌పై తాతా మధు

## వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం కాదు: మహేశ్ గౌడ్

బీఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలని మండలిలో తీర్మానం పెట్టామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మనువాద పార్టీ అంటూ వ్యాఖ్యానించారు.

## ప్రజా ప్రదేశాల్లో ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: ఎమ్మెల్యే పద్మావతి

హైదరాబాద్,

ప్రజా ప్రదేశాల్లో ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళ కానిస్టేబుల్ ముందు బీఆర్ఎస్ నేతలు షర్ట్స్ తీయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఇతర సంఘాల ప్రతి నిధులతో కలిసి మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశామని అన్నారు. సోమవారం అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై మహిళా కమిషన్‌కు అర్జీ ఇచ్చామని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. మహిళా పోలీసుల ఎదుట ఎమ్మెల్యేలు షర్టులు విప్పడం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అన్ని ఆధారాలతో మహిళా కమిషన్‌కు వివరాలు సమర్పించామని చెప్పారు. ఎమ్మెల్యేల చర్య మహిళా గౌరవానికి భంగం కలిగించేలా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బాధ్యులైన ఎమ్మెల్యేలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే పద్మావతి విజ్ఞప్తి చేశారు.



అర్జున్ సమాచారమ్

# స్పీకర్ కంటతడి దృశ్యాలపై రేవంత్ ఆవేదన..

## ప్రసాద్‌కు సీఎం, డిప్యూటీ సీఎం పరామర్శ

### బాధ్యులపై తప్పకుండా తగిన చర్యలు

### ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా

### రాజ్యాంగ పదవుల ప్రతిష్ఠ కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి







తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిశారు. ఈరోజు(మంగళవారం) అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో ప్రసాద్‌ను పరామర్శించారు. నిన్న(సోమవారం) అసెంబ్లీ ఎదుట జరిగిన పరిణామాలపై స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఓదార్చారు. ప్రసాద్‌పై వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఆవరణలో అధికారులపై దాడుల ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మహిళా అధికారుల పట్ల బీఆర్ఎస్ నేతల అనుచిత ప్రవర్తనపై విమర్శలు గుప్పించింది. స్పీకర్‌ను అసభ్య పదజాలంతో దూషించడం ప్రజాస్వామ్యానికి అవమానమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో నిన్నటి ఘటనలపై మీడియాలో ప్రముఖంగా వచ్చిన కథనాల నేపథ్యంలో స్పీకర్‌ను సీఎం పరామర్శించారు. ఈరోజు(మంగళవారం) అసెంబ్లీకి వచ్చిన వెంటనే స్పీకర్ ఛాంబర్‌లో ప్రసాద్ కుమార్‌ను ఓదార్చారు. తనను వ్యక్తిగతంగా దూషించటంతో స్పీకర్ కంట తడి పెట్టుకున్న దృశ్యాలపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన చెందారు. బాధ్యులపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్పీకర్‌కు హామీ ఇచ్చారు. ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ గౌరవం, రాజ్యాంగ పదవుల ప్రతిష్ఠ కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# అంతిమ విజయం సత్యానిదే

### ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు

### యువత మాత్రం సత్యమార్గంలో ప్రయాణిస్తోంది

### ప్రధాని మోదీ

ఇంటర్నెట్ డెస్క్:

అసత్యాల ప్రతిధ్వనిని సత్యం జయిస్తుందని ప్రధాని మోదీ తాజాగా వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని వడోదరలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి మాట్లాడారు. అసత్యాల ప్రతిధ్వనుల ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. కానీ భారత దేశ యువత మాత్రం సత్యమార్గంలో ప్రయాణిస్తోందని చెప్పారు. తప్పుదారి పట్టించే వారు ప్రతి చోటా తారసపడుతూనే ఉంటారని అన్నారు. అంతకుముందు ప్రధాని వడోదరలో రూ.20 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సభకు పెద్ద ఎత్తున హాజరైన గుజరాత్ యువతను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. 'ఇటీవలే వడోదర, ముంబై మధ్య డబుల్ డెకర్ గూడ్స్ రైలు ప్రారంభమైంది. ఈ రైలు ద్వారా ఒక్క ట్రిప్‌లో 250 ట్రక్కులకు సమానమైన సరకును తరలించవచ్చు. ఇలాంటి సందర్భాల్లో కూడా కొందరు ఎంట్రీ ఇచ్చి విమర్శలు గుప్పిస్తారు. ట్రక్ డ్రైవర్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తారు. ట్రక్కుల పరిస్థితి ఏమిటని అంటారు. వాళ్లకు గొణిగేందుకు మరో అంశం దొరికినట్టే' అని ప్రతిపక్షాలకు చురకలు అంటించారు. 2014కు ముందు సరకు రవాణా ప్రత్యేక కారిడార్ నిర్మాణం కిలోమీటరు మేర కూడా ముందుకు సాగలేదని విమర్శించారు.

# కేసీఆర్ ఫాంహౌస్ వద్ద హైటెన్షన్.. కాంగ్రెస్ శ్రేణుల ముట్టడి యత్నం



సిద్దిపేట,

: గజ్వేల్ నియోజకవర్గంలోని మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు డప్పు చప్పుళ్లతో ఫాంహౌస్ ముట్టడికి యత్నించారు. దీంతో వారిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎర్రవెల్లి ఫాంహౌస్ వద్ద వెయ్యి డప్పులతో చావు డప్పు కొడతామంటూ కాంగ్రెస్ నేతలు ఇచ్చిన పిలుపుతో పోలీసులు అలర్ట్ అయ్యారు. కేసీఆర్ ఫాంహౌస్ వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. చెక్‌పోస్ట్‌లు పెట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫాంహౌస్‌కు వస్తున్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకుంటున్నారు.

### ఫాంహౌస్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..

మరోవైపు ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బయలుదేరారు. అసెంబ్లీ నుంచి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఆధ్వర్యంలో గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు ఫాంహౌస్‌కు పయనమయ్యారు. కేసీఆర్ చావును కోరుకుంటున్నామంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు, ఫాంహౌస్‌కు వెళ్తోన్న పలువురు బీఆర్ఎస్ నేతలను బొల్లారం చౌరస్తాలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాగ్వివాదానికి దిగారు. 'మా ఇంటికి మేము వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారంటూ' ఫైర్ అయ్యారు. అటు కాంగ్రెస్ నేతలు, ఇటు బీఆర్ఎస్ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు చేరుకుంటున్న నేపథ్యంలో ఏం జరుగుతుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

# పరువునష్టం కేసులో రాహుల్‌కు ఎదురుదెబ్బ.. పిటిషన్ కొట్టివేసిన బాంబే కోర్టు

ఇంటర్నెట్ డెస్క్:

ప్రధాని మోదీపై అనుచిత వాఖ్యలు చేశారన్న ఆరోపణలతో నమోదైన పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి ఎదురుదెబ్బ తగిలింది. పరువునష్టం కేసును కొట్టివేయాలంటూ రాహుల్ వేసిన పిటిషన్‌ను బాంబే హై కోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసుకు సంబంధించిన విచారణ యథావిధిగా కొనసాగనుంది. రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలు ఒప్పందానికి సంబంధించిన వివాదం నేపథ్యంలో ప్రధానిని రాహుల్‌గాంధీ .. 'కమాండర్ ఇన్ థీఫ్' అని పేర్కొంటూ సోషల్‌మీడియాలో, సభలలో వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ కార్యకర్త మహేష్ శ్రీమల్ పరువునష్టం కింద బాంబే హైకోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. దీంతో పరువు నష్టం కేసులో క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను బాంబే హైకోర్టు కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# బీఆర్ఎస్ దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులకు మంత్రి సీతక్క పరామర్శ

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద నిన్న(సోమవారం) బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులను మంత్రి సీతక్క పరామర్శించారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను మంత్రికి మహిళా పోలీసు అధికారులు వివరించారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసభ్యంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అసభ్యంగా తాకారని.. దానికి సంబంధించిన విజువల్స్ చూపించి.. సీతక్కకు మహిళా పోలీసులు ఫిర్యాదు చేశారు. 'మా డ్యూటీలు మేము చేస్తుంటే టీ షర్టులు విసిరేసి మీది మీదికి వచ్చారు.. విధి నిర్వహణలో మేము చాలా ఇబ్బందులు పడ్డాం' అని మహిళా పోలీసులు వివరించారు. తాము అధికారంలోకి వచ్చాక అంతు చూస్తామని బెదిరించారని ఆవేదన చెందారు. తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఫొటోలు, విజువల్స్ చూసి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి డ్యూటీలు చేయాల్సిన అవసరం లేదని కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడి వస్తోందని తెలిపారు. ఈ క్రమంలో మహిళా పోలీసులకు మంత్రి ధైర్యం చెప్పారు. 'ధైర్యంగా ఉండండి మా ప్రభుత్వం అండగా ఉంటుంది. మీ డ్యూటీ మీరు చేయండి. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదు' అని సీతక్క భరోసా ఇచ్చారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే ఆలోచన మాకు లేదు: స్పీకర్

హైదరాబాద్,

తాను ప్రజాస్వామిక పద్ధతిలో సభ నడుపుతున్నానని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వ్యాఖ్యానించారు. నిన్నటి సంఘటనతో తాను బీఆర్ఎస్ నేతలకు మైక్ ఇవ్వనని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) తనకు బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెబుతారని అనుకున్నానని అన్నారు. ఇవాళ అసెంబ్లీలో స్పీకర్ మాట్లాడారు. తనకు క్షమాపణ చెప్పకపోగా బీఆర్ఎస్ సభ్యులు సభను డైవర్షన్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను మొదటిసారి బీఆర్ఎస్ సభ్యులపై కోప్పడుతున్నానని తెలిపారు. తనను ఎవరూ ఎప్పుడూ ఏం అనలేదని అన్నారు. తానెప్పుడు మీడియా ముందుకు రాలేదని తెలిపారు.

### కేసీఆర్ సభకు రావాలి..

ఇలాంటి సంఘటనలు తనకు ఎప్పుడూ ఎదురుకాలేదని స్పీకర్ గడ్డం ప్రసాద్ వ్యాఖ్యానించారు. 'నేను చాలా భావోద్వేగంతో ఉన్నాను. ఈరోజు సభను నడిపించలేకపోతున్నా. ప్యానెల్ స్పీకర్‌ను పెట్టి సభ నడిపించాలని కోరాను. మాజీ సీఎం కేసీఆర్ స్వయంగా వచ్చి క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ సభకు రావాలి. ప్రతిసారి సభకు ముందు కేసీఆర్‌కి కాల్ చేస్తాను. నా ఆరోగ్యం సహకరిస్తే వస్తానని కేసీఆర్ చెప్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు సభలో సభ్యుడు కాకపోయినా చర్యలు తీసుకునే అధికారం ఉంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే ఆలోచన మాకు లేదు. జరిగిన పరిణామాల పట్ల చింతిస్తున్నాను. ప్యానల్ స్పీకర్‌గా కడియం శ్రీహరిని కూర్చోబెడుతున్నాం. తాతా మధు వ్యాఖ్యలతో ఈ రోజు చైర్ లో కూర్చోవాలని లేదు' అని స్పీకర్ గడ్డం ప్రసాద్ పేర్కొన్నారు.

# స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం కాదు: మహేశ్ గౌడ్

హైదరాబాద్,

బీఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలని మండలిలో తీర్మానం పెట్టామని టీపీసీసీ చీఫ్ మహేశ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మనువాద పార్టీ అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ లాంటి పార్టీ ప్రజలకి అవసరమే లేదని.. ఆ పార్టీ ఆలోచన విధానంలోనే దళిత వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీయే అని అనేకసార్లు రుజువైందన్నారు. భట్టి విక్రమార్క సీఎల్పీ నాయకుడైతే బీఆర్ఎస్ తట్టుకోలేకపోయిందని టీపీసీసీ చీఫ్ అన్నారు. గడ్డం ప్రసాద్ స్పీకర్ అయితే బీఆర్ఎస్ తట్టుకోలేకపోతోందని విమర్శించారు. దళిత స్పీకర్‌ను అధ్యక్ష అని అనలేకనే కేసీఆర్ సభకి రావడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం కాదన్నారు. స్వతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో దళితుల పాత్ర గొప్పదని అన్నారు. దళితులకు కాంగ్రెస్ పెద్దపీట వేసిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



# కేసీఆర్ చావును కోరుకుంటున్న సీఎం రేవంత్: వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్,

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చావును కోరుకుంటున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్.. మీడియా ముఖంగా అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ ఇంటిపైన దాడి చేయిస్తామన్నారని తెలిపారు. ఎందుకు ఇంత స్థాయికి దిగజారుతున్నారో? చెప్పాలంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.కేసీఆర్ ఇంటి వద్ద వెయ్యి డప్పులతో దాడి చేస్తామని శంకర్ అన్నారని తెలిపారు. అది శంకర్ అన్న మాట కాదని.. సీఎం రేవంత్ రెడ్డి అన్నా మాటని వ్యాఖ్యానించారు. వెంటనే శంకర్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేశారు. శాసనసభలో ఈ ముఖ్యమంత్రి ఏం మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్‌పై వేముల ప్రశాంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ బేషరతుగా సమాధానం చెప్పాలన్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. అసెంబ్లీకి రాకుండా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంపై దాడి చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మగోడువైతే కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోవాలని వేముల ప్రశాంత్ రెడ్డికి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వేముల వీరేశంపై డీజీపీ చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసీఆర్ చావు గురించి మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

### డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫైర్

అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరగాలి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆకాంక్షించారు. అందుకు సహకరించడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన స్పష్టం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అవినీతిని గత సమావేశాల్లో బయటపెట్టామని గుర్తు చేశారు. శిఖండిలా కడియం శ్రీహరిని ముందు పెట్టి రాజకీయాలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై నిప్పులుచెరిగారు. మమ్మల్ని సభ లోపలికి రానివ్వకుండా తమపైనే కేసులు పెట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవేదన వ్యక్తం చేశారు.స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి ఏమీ అనలేదని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చైర్‌ను అవమానించారని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. సాటి మహిళలను అవమానించే విధంగా మంత్రి సీతక్క మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలు మాట్లాడిన దానిపై సోమవారమే క్లారిటీ ఇచ్చామని పేర్కొన్నారు.స్పీకర్‌ను తాతా మధు ఏమీ అనలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత్ర రాహుల్ గాంధీని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తిడితే కేసీఆర్ బహిరంగంగా ఖండించారని ఈ సందర్భంగా వివేకానంద గుర్తు చేశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా మాట్లాడారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారికి క్షమాపణ చెప్పాలి. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానించే విధంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారని వివేకానంద తెలిపారు.

### కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా?: బీఆర్ఎస్ ఎమ్మెల్యే

అసెంబ్లీ గేటు వద్ద ఏం జరిగిందో విచారణ చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలం మేము వెనుక ఉన్నామని తెలిపారు. పోలీసులు బారికేడ్లు లాగడంతో మహిళా ఎమ్మెల్యేలు కింద పడ్డారని చెప్పారు. మహిళా పోలీసులను దగ్గర పెట్టి ఇబ్బందులు సృష్టించారని పేర్కొన్నారు. అసెంబ్లీకి వస్తే తమపై దాడులు చేస్తున్నారని అన్నారు.మహిళా ఎమ్మెల్యేలను పోలీసులు ఎందుకు లోపలికి పంపలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. సీఎం అసెంబ్లీకి వచ్చి కేసీఆర్‌పైన బూతు పురాణాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పుడు సీఎంగా కేసీఆర్ ఉన్నారా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతగాక పోతే సీఎం పదవికి రాజీనామా చెయ్యాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ స్పష్టం చేశారు.అంతేకానీ కేసీఆర్ ఎందుకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను ఆమె ప్రశ్నించారు. తమకు ఎమ్మెల్యేలుగా సభలోకి వచ్చే హక్కు ఉందన్నారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా? అని కాంగ్రెస్ నేతలను నిలదీశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై కేసు పెట్టి అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోవా లక్ష్మీ డిమాండ్ చేశారు.

# మేయర్, డిప్యూటీ మేయర్‌కు పూలే దంపతుల చిత్రపటాల అందజేత

## ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థల్లో పూలే దంపతుల చిత్రపటాలు ఏర్పాటు చేయాలి

### పూలే దంపతుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి: నరెడ్ల శ్రీనివాస్



**అర్జున సమాచారం చెన్నూరు నియోజకవర్గం సెప్టెంబర్ 8**

మంచిర్యాల్: మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల ఆశయాలను భావితరాలకు అందించడంతో పాటు, వారి సేవలను సమాజానికి నిరంతరం గుర్తుచేసే విధంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలో వారి చిత్రపటాలను ఏర్పాటు చేయాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ కోరారు ఈరోజు మంచిర్యాల్ నగర ప్రథమ పౌరురాలు, మేయర్ ధరణి మధు గారికి, డిప్యూటీ మేయర్ చల్ల రమ్య గారికి మహాత్మా జ్యోతిరావు పూలే--సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటాలను అందజేసి, వాటిని వారి వారి అధికారిక కార్యాలయాల్లో గౌరవప్రదంగా ఏర్పాటు చేయాలని బీసీ సమాజ్ పక్షాన విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ సందర్భంగా నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతి బీసీ ప్రజాప్రతినిధి తమ అధికారిక కార్యాలయాల్లో, వ్యక్తిగత కార్యాలయాల్లో పూలే దంపతుల చిత్రపటాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు, వారి ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలని కోరారు పూలే దంపతుల ఆశయాలను కేవలం చిత్రపటాలకే పరిమితం చేయకుండా---విద్యను ప్రోత్సహించడం, సామాజిక సమానత్వాన్ని సాధించడం, మహిళా సాధికారతకు కృషి చేయడం, అణగారిన వర్గాల అభ్యున్నతికి తోడ్పడటం వంటి విస్తృత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే--సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటాలను అధికారికంగా ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని బీసీ సమాజ్ పక్షాన విజ్ఞప్తి చేశారు అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర విద్యాసంస్థల్లో పూలే దంపతుల చిత్రపటాలను ఏర్పాటు చేసి, వారి జీవిత చరిత్ర, విద్యా ఉద్యమం, మహిళా విద్య కోసం చేసిన కృషి, సామాజిక సమానత్వం కోసం సాగించిన పోరాటాన్ని విద్యార్థులకు పరిచయం చేయాలని నరెడ్ల శ్రీనివాస్ కోరారు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు విద్య, మహిళా విద్య, సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతి, ఆత్మగౌరవం కోసం చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు పూలే దంపతుల చిత్రపటం ఏర్పాటు చేయడం కేవలం గౌరవ సూచకం మాత్రమే కాదు; వారి ఆశయాలను స్మరించుకుంటూ విద్య, సమానత్వం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం కోసం ఆచరణలో పనిచేయాలనే బాధ్యతకు ప్రతీకగా నిలవాలని నరెడ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా కార్యదర్శి బియ్యాల సత్తయ్య, బీసీ సమాజ్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట పద్మాదేవి, మంచిర్యాల్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఇనవంక నాగలక్ష్మి, గాండ్ల తిలకేశ్వర రాష్ట్ర నాయకులు జక్కం రవీందర్, నాయి బ్రాహ్మణ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య, మైనార్టీ నాయకులు ఎండి హుస్సేన్, బీసీ సమాజ్ జిల్లా నాయకులు గొల్ల సత్యనారాయణ, పొదిశెట్టి వినోద్, పట్టణ నాయకులు చల్ల విజయ్ కుమార్, తాటిపాముల సమ్మయ్య, పల్లపు శ్రీనివాస్, ముదిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ తాత మదు ను వెంటనే సస్పెండ్ చేయాలి



**జన్నారం ప్రతినిధి :అర్జున్ సమాచారం సెప్టెంబర్7:**

జన్నారం : అసెంబ్లీ స్పీకర్ పై సమాజం తలదించుకునేలా వాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందు నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అంటేనే దళిత వ్యతిరేక పార్టీ అని అన్నారు. దళితులు ఉన్నత పదవుల్లో ఉంటే దొరల కండ్లు మండుతున్నాయన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిని ఉద్దేశించి ఎమ్మెల్సీ తాత మధు చేసిన వాఖ్యలు తెలంగాణ సమాజానికి సిగ్గు చేటన్నరు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మార్కెట్ చైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ, పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ-భూమేష్, మార్కెట్ వైఎస్ చైర్మన్ ఫాసిఉల్లా, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముజాఫర్, రాజ సెల్ అధ్యక్షులు మామిడిపెల్లి ఇంద్రయ్య, పీఆర్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు వీణ రియజోద్దీన్, సర్పంచ్ లు ఫోరం అధ్యక్షులు కుదిరే వెంకన్న, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి హేమంత్ చారి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గొర్రె మహేష్ యాధవ్,సీనియర్ నాయకులు ముత్యం సతీష్, దూమల్ల రమేష్, మచ్చ శంకరయ్య,సుధాకర్, నందు నాయక్, అబ్దుల్ ముజ్జు ,దూమల్ల ప్రవీణ్, గంగన్న, పాదం రాకేష్, పాపా గౌడ్, సోషల్ మీడియా నాయకులు షాకిర్, రాహుల్, సర్పంచ్ లు, వర్డ్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం.

### -కొమ్ముగూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పఠనోత్సవం.



**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 08. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

జైపూర్ మండలము కొమ్ముగూడెం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పఠనోత్సవ కార్యక్రమం కొమ్ముగూడెం ప్రాథమిక పాఠశాలలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ గౌరవ సర్పంచ్ హాజరై విద్యార్థులతో కలిసి పుస్తకాలు చదివారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాధారణ విజ్ఞాన పుస్తకాలను కూడా చదవాలని సూచించారు. పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు భాగస్వాములు కావడం విశేషంగా నిలిచింది. తమ పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్.

### -మంచిర్యాల నుంచి 10 వేల మందికి తగ్గకుండా తరలిరావాలి.

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 08. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

మంచిర్యాల: తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 10న గురువారం నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి పిలుపునిచ్చారు. రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమ విజయవంతానికి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, జిల్లా నీటిపారుదల కార్యాలయం, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ, ఉపాధి శిక్షణ కేంద్రం, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ముందస్తు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. అనంతరం చలో హైదరాబాద్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా నుంచి 10 వేల మందికి తగ్గకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు తరలిరావాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా నుంచి పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా



సహ చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, ఉప ప్రధాన కార్యదర్శులు అత్తే సుధాకర్, బొడ్డు శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శులు నడిమెట్ల సత్యనారాయణ, తంగళ్లపల్లి తిరుపతి, వెంకటేష్, నాయకులు జ్యోతి, పద్మలత, మున్సిపల్, నీటిపారుదల, ఉపాధి, వైద్య శాఖల ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు, జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పూలే దంపతుల చిత్రపటాలు ఏర్పాటు చేయాలి

### -వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలి: నరెడ్ల శ్రీనివాస్

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 08. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**



మంచిర్యాల: మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల ఆశయాలను భావితరాలకు అందించడంతో పాటు వారి సేవలను సమాజం నిరంతరం గుర్తుచేసుకునేలా ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలో వారి చిత్రపటాలను ఏర్పాటు చేయాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ కోరారు. మంచిర్యాల నగర మేయర్ ధరణి మధు, ఉపమేయర్ చల్ల రమ్యలకు పూలే దంపతుల చిత్రపటాలను బీసీ సమాజ్ పక్షాన అందజేశారు. వాటిని వారి అధికారిక కార్యాలయాల్లో గౌరవప్రదంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పూలే దంపతుల ఆశయాలను కేవలం చిత్రపటాలకే పరిమితం చేయకుండా విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతి బీసీ ప్రజాప్రతినిధి తమ అధికారిక, వ్యక్తిగత కార్యాలయాల్లో పూలే దంపతుల చిత్రపటాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పూలే దంపతుల చిత్రపటాలను అధికారికంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో వారి చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలే దంపతుల జీవిత చరిత్ర, విద్యా ఉద్యమం, మహిళా విద్య కోసం చేసిన కృషి, సామాజిక సమానత్వం కోసం సాగించిన పోరాటాన్ని విద్యార్థులకు పరిచయం చేయాలని సూచించారు. పూలే దంపతుల చిత్రపటం ఏర్పాటు చేయడం గౌరవ సూచకంగా నిలవడమే కాకుండా విద్య, సమానత్వం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం కోసం పనిచేయాలనే బాధ్యతకు ప్రతీకగా నిలవాలని నరెడ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు బీసీ సమాజ్ జిల్లా కార్యదర్శి బియ్యాల సత్తయ్య, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట పద్మాదేవి, మంచిర్యాల పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఇనవంక నాగలక్ష్మి, గాండ్ల తిలకేశ్వర రాష్ట్ర నాయకులు జక్కం రవీందర్, నాయి బ్రాహ్మణ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య, మైనార్టీ నాయకులు ఎండి హుస్సేన్, బీసీ సమాజ్ జిల్లా నాయకులు గొల్ల సత్యనారాయణ, పొదిశెట్టి వినోద్, పట్టణ నాయకులు చల్ల విజయ్ కుమార్, తాటిపాముల సమ్మయ్య, పల్లపు శ్రీనివాస్, ముదిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌమార బాలబాలికల ఆరోగ్యంపై విస్తృత అవగాహన.

### -జిల్లాలో పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో కార్యక్రమాలు.

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 08. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**




మంచిర్యాల: కౌమార బాలబాలికల ఆరోగ్య పరిరక్షణ కోసం జిల్లాలోని పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కౌమార ఆరోగ్య కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10 నుంచి 19 సంవత్సరాల బాలబాలికలకు కౌమార ఆరోగ్యం, పోషకాహారం, రక్తహీనత, మానసిక ఆరోగ్యం, రుతుస్రావం, మంచి స్పర్శ--చెడు స్పర్శ, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, అకాల గర్భధారణ, రక్తహీనత, ప్రసూతి మరణాలు, శిశు మరణాలపై బాలబాలికలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని బాలికలకు, 21 సంవత్సరాలు నిండని బాలురకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని వివరించారు. చెడు స్పర్శకు గురైనప్పుడు వెంటనే దూరంగా వెళ్లి నమ్మకమైన వ్యక్తికి తెలియజేయాలని, అవసరమైతే బాలల సహాయవాణి 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, కార్యక్రమ అధికారి డాక్టర్ అనిల్, జిల్లా మాధ్యమ అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ప్రధాని బీమా పరిహారం రూ. 2 లక్షల చెక్కు అందజేసిన ఎస్‌బిఐ మేనేజర్

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 08:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన' (పిఎంజేజేబివై ) పథకం ఒక నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసానిచ్చింది. తిర్యాణి గ్రామానికి చెందిన బోర్లకుంట స్వప్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) భీమారం శాఖలో పిఎంజేజేబివై ఇన్సూరెన్స్ చేసుకున్నారు. ఇటీవల ఆమె అనారోగ్యంతో మరణించగా, బీమా క్లెయిమ్ ద్వారా మంజూరైన రూ. 2 లక్షల బీమా చెక్కును ఆమె నామినీ అయిన పొట్లం శేరి సాయితేజ కి భీమారం ఎస్‌బిఐ శాఖ కార్యనిర్వాహణ అధికారి జి. సుబ్బారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ జి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఖాతాదారుడు తప్పనిసరిగా ప్రభుత్వ బీమా పథకాలలో చేరి తమ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించుకోవాలని సూచించారు. చిన్న మొత్తం ప్రీమియం తో కుటుంబానికి ఆపద సమయం లో ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు.



ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జి. సుమంత్, సిబ్బంది బి. శంకర్, కె. సతీష్ కుమార్, పి.ఎస్.వై. తేజస్వి, ఆర్. గణకామేష్ మరియు పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

## సంపాదకీయం...

# మద్యం ఆదాయంతోనా మనుగడా?

ప్రభుత్వానికి ఆదాయం రావడం తప్పు కాదు. కానీ ఆ ఆదాయానికి మూలం ఏమిటన్నదే అసలు ప్రశ్న. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే మద్యం అమ్మకాలపై ప్రభుత్వ ఖజానాలు ఆధారపడాల్సిన పరిస్థితి వస్తే.. అది కేవలం ఆర్థిక అంశంగా చూడగలమా? ఒకవైపు మద్యపానాన్ని తగ్గించాలని ప్రచారం చేస్తూనే.. మరోవైపు మద్యం అమ్మకాల ద్వారా భారీగా ఆదాయం సమకూర్చుకోవడం ప్రభుత్వ విధానాల్లో కనిపిస్తున్న వైరుధ్యాన్ని బయటపెడుతోంది. మద్యం విక్రయాలు పెరిగితే ఖజానా నిండొచ్చు. కానీ అదే సమయంలో కుటుంబాలపై ఆర్థిక భారం పెరగడం, ఆరోగ్య సమస్యలు తీవ్రమవడం, సామాజిక సమస్యలు ఉత్పన్నం కావడం జరుగుతుంటే.. ఆ ఆదాయాన్ని అభివృద్ధికి విజయంగా ఎలా పరిగణించాలి? ప్రజల అవసరాల నుంచి వచ్చే ఆదాయం ఒక ఎత్తయితే.. ప్రజల బలహీనత నుంచి వచ్చే ఆదాయం మరో ఎత్తు. అయితే ప్రశ్న ఒక్కటే –ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థకు మద్యం ఎంతకాలం ప్రధాన ఆధారంగా ఉండాలి? ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం కంటే మద్యం ఆదాయానికే ప్రాధాన్యం ఇస్తున్నామా? అనేది ఆలోచించాలి. భారతదేశంలో ఏ రాష్ట్ర బడ్జెట్ చూసినా, ఏటా ఆదాయ వనరుల లెక్కలు తీసినా ఒక చేదు నిజం స్పష్టంగా కనిపిస్తుంది. దేశంలోని మెజారిటీ రాష్ట్రాల ఆర్థిక బండిని నడిపిస్తోంది 'మద్యం' అమ్మకాలే! ఉచిత పథకాలు, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు... ఇలా దేనికైనా సరే, మద్యం ద్వారా వచ్చే ఎక్సైజ్ ఆదాయమే రాష్ట్ర ప్రభుత్వాలకు కామధేనువులా మారిందంటే అతిశయోక్తి కాదు. ఒక రకంగా చెప్పాలంటే, నేడు దేశంలో 'మద్యం అమ్మకాలతోనే ప్రభుత్వాలు నడుస్తున్నాయి' అనడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. దేశవ్యాప్తంగా వస్తుసేవల పన్ను అమలులోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలకు సొంతంగా పన్నులు పెంచుకునే హక్కులు చాలా వరకు తగ్గిపోయాయి. కానీ, మద్యం, పెట్రోలియం ఉత్పత్తుల జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. ఇదే రాష్ట్ర ప్రభుత్వాలకు అతిపెద్ద అస్త్రంగా మారింది. ఒక విధంగా చెప్పాలంటే వరంగా మారిందనే చెప్పాలి. అడకత్తెరలో భారత్ ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పుడల్లా, బడ్జెట్ లోటును పూడ్చుకోవడానికి ప్రభుత్వాలు ఎంచుకునే తక్షణ మార్గం మద్యంపై పన్నులు పెంచడమే. బాటిల్ ధర రూ. 1000.. ప్రభుత్వ వాటా రూ. 700! మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వాలు ఏ స్థాయిలో లాభపడుతున్నాయో తెలియజేసే విశ్లేషణ ఇది. మీరు కొనే ప్రతి రూ. 1,000 మద్యం బాటిల్‌పై దాదాపు రూ. 350 నుండి రూ. 700 వరకు పన్నుల రూపంలోనే ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది. అంటే మద్యం అసలు తయారీ ధర, రవాణా ఖర్చుల కంటే దానిపై ప్రభుత్వాలు విధించే పన్నులే రెండు మూడు రెట్లు ఎక్కువగా ఉంటున్నాయి. పండుగల సీజన్‌లో కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే వందల, వేల కోట్ల రూపాయల మద్యం అమ్ముడుపోతుంది. గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి కోడిపందాలు, విందు వినోదాల కారణంగా పల్లెల్లో మద్యం ఏరులై పారుతుంది. పట్టణాల కంటే గ్రామీణ జిల్లాల్లో ఈ సమయంలో విక్రయాలు రెట్టింపవుతాయి. తెలంగాణలో దసరా పండుగ సమయంలో మద్యం విక్రయాలు భారీగా ఉంటాయి. ఇంకా వివరంగా చెప్పాలంటే డిసెంబర్ ఆఖరి మూడు రోజుల్లో అంటే డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కలిపి దాదాపు రూ. 1,000 కోట్ల నుండి రూ. 1,300 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరుగుతాయి. ప్రతి నిమిషానికి సగటున 90 కి పైగా లిక్కర్ బాటిళ్లు అమ్ముడవుతుంటాయి. ఈ ట్రెండ్ దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఉంది. కేరళలో ఓనమ్ పండుగ సమయంలో కేరళ బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా కేవలం 10 –12 రోజుల్లోనే దాదాపు వెయ్యికోట్లకు పైగా మద్యం విక్రయాలు జరిగి సరికొత్త రికార్డు సృష్టించాయి.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం!

**జన్నారం ప్రతినిధి: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 8 :**



నిన్న తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై జరిగిన దాడిని నిరసిస్తూ, ఈరోజు ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ గారి ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు జన్నారం మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ సందర్భంగా ముందస్తుగా అరెస్టయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు: సర్పంచ్ పేరం శ్రీనివాస్. సుతారి వినయ్ కుమార్. ఫజల్ ఖాన్. ఉపసర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి. జాడి గంగాధర్‌బాలసాని శ్రీనివాస్ గౌడ్. ప్రేమ్ సాగర్. బాధవత్ సాయికిరణ్. భూతం శ్రీనివాస్. అప్పని సాయికుమార్ తదితర బీఆర్ఎస్ నాయకులుప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కూడా హరించే విధంగా ముందస్తు అరెస్టులు చేయడం సరైన చర్య కాదు. అరెస్టులతో బీఆర్ఎస్ నాయకుల గొంతులను అణచలేరు.. ప్రజా సమస్యలపై ప్రశ్నించే స్వరాలను ఆపలేరు అన్నారు

# అసెంబ్లీ ఘటనపై జైపూర్‌లో బీఆర్ఎస్ నిరసన.

### –కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా.

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 08. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

జైపూర్: అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మహిళా శాసనసభ్యులపై



జరిగిన దాడికి నిరసనగా మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, చెన్నూరు మాజీ శాసనసభ్యుడు బాల్క సుమన్ ఆదేశాల మేరకు జైపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం జైపూర్ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మహిళా శాసనసభ్యులు, పార్టీ నాయకులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జరిగిన పరిణామాలను తెలంగాణ సమాజం నిశితంగా పరిశీలిస్తోందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి సమాధానం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. కార్యక్రమంలో జైపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం


**అర్జున్ సమాచారం । సెప్టెంబర్ 8 । ముత్తారం రిపోర్టర్**

ముత్తారం గ్రామానికి చెందిన అనవేన కిషోర్ తల్లి అనవేన రాజమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కిషోర్ చిన్ననాటి మిత్రులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా తమ మిత్రునికి అండగా నిలుస్తూ కిషోర్ కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందించారు. చిన్ననాటి స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ ఆపద సమయంలో కుటుంబానికి తోడుగా నిలిచిన మిత్రులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సభ్యులు కుక్కల చంద్రమౌళి, సముద్రాల ఓదెలు, ఉదరి రమేష్, పెయ్యాల కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట



# టీ20 క్రికెట్‌లో శ్రీ చరణి అరుదైన ఫీట్!

దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్ 2026లో భారత జట్టు తన జోరును కొనసాగిస్తోంది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 137 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణులు అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా యువ బౌలర్, తెలుగు తేజం శ్రీ చరణి తన అద్భుతమైన బౌలింగ్‌తో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 193 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం 194 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన హాంకాంగ్ జట్టు భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. ముఖ్యంగా శ్రీ చరణి తన స్పెల్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టింది. తన అద్భుతమైన బౌలింగ్‌తో హాంకాంగ్ పతనాన్ని శాసించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో కేవలం 3.2 ఓవర్లు బౌలింగ్ చేసిన శ్రీ చరణి, 16 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టింది. ఈ ప్రదర్శనతో ఆమె ఒకే క్యాలెండర్ ఇయర్‌లో భారత మహిళల జట్టు తరఫున అత్యధిక టీ20 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. 2026 క్యాలెండర్ ఇయర్‌లో చరణి ఇప్పటివరకు మొత్తం 31 వికెట్లు పడగొట్టింది. ఈ క్రమంలో 2024లో 30 వికెట్లు తీసిన దీప్తి శర్మ రికార్డును ఆమె అధిగమించింది. ప్రస్తుతం ఈ జాబితాలో స్పిన్నర్ పూనమ్ యాదవ్ అగ్రస్థానంలో ఉంది. ఆమె 2018లో 35 వికెట్లు తీసి ఈ రికార్డును నెలకొల్పింది. చరణి ప్రస్తుత ఫామ్ చూస్తుంటే, ఈ ఏడాది ముగిసేలోపు పూనమ్ యాదవ్ రికార్డును కూడా బద్దలు కొట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి.




# .ఏడుగురు ఆటగాళ్లపై పాకిస్థాన్ వేటు

ఇంగ్లండ్ జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్ జట్టు చిత్తుగా ఓడిపోయింది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు జట్టు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఇందులోభాగంగా, జట్టులో పెను మార్పులకు శ్రీకారం చుడుతూ, ఏకంగా ఏడుగురు ఆటగాళ్ళపై వేటు వేసింది. ఇంగ్లండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాక్ జట్టు 194 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. దీంతో సిరీస్ మధ్యలోనే సమూల మార్పులు చేపడుతూ ఏకంగా ఏడుగురు ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించింది. అలాగే, రెడ్–బాల్ కోచింగ్ సిబ్బందిపై కూడా వేటు వేసింది. వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్, ఓపెనర్ ఇమామ్–ఉల్–హక్, పరిమిత ఓవర్ల క్రికెట్ మాజీ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘాతో పాటు అలీ ఉస్మాన్, అమీర్ జమాల్, ముహమ్మద్ అవైస్ జాఫర్, ఖుర్రం షాజాద్లను జట్టు నుంచి విడుదల చేస్తున్నట్లు పీసీబీ ప్రకటించింది. వీరి స్థానంలో ఏడుగురు కొత్త ఆటగాళ్లను ఎంపిక చేసింది. వీరిలో సైమ్ అయూబ్, అబ్దుల్లా ఫజల్లకు టెస్ట్ అనుభవం ఉండగా, అరాఫత్ మిన్హాస్, మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బేగ్, మహమ్మద్ ఇమ్రాన్, రజావుల్లాలకు తొలిసారిగా టెస్ట్ జట్టులో చోటు లభించింది. ఆటగాళ్లపైనే కాకుండా కోచింగ్ సిబ్బందిలోనూ మార్పులు చేసింది. టెస్ట్ క్రికెట్ హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌ను బాధ్యతల నుంచి తప్పించింది. వారి స్థానంలో ఈ పర్యటన ముగిసే వరకు వైట్–బాల్ కోచ్ మైక్ హెసన్, యాష్లే నోఫ్కేలకు అదనపు బాధ్యతలు అప్పగించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో పాకిస్థాన్ ఇప్పటికే 0–2తో వెనుకబడగా.. ఆటగాళ్ల పేలవ ఫామ్, గాయాల వివాదాలే ఈ మార్పులకు ప్రధాన కారణమని తెలుస్తోంది. కాగా, ఇరు జట్ల మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభంకానుంది.

# భారత్--జపాన్ మధ్య చారిత్రాత్మక పోరు..

భారత్–జపాన్ దేశాల మధ్య దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని క్రికెట్ మైదానంలో ప్రత్యేక రీతిలో జరుపుకోనున్నారు. భారత పురుషుల క్రికెట్ జట్టు జపాన్‌తో ఓ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడనుంది. ఇటువంటి అంతర్జాతీయ మ్యాచ్‌లో ఈ రెండు జట్లు తలపడటం ఇదే మొదటిసారి కావడం ఈ మ్యాచ్‌ను చారిత్రాత్మకంగా నిలుపుతోంది. సుజుకి కప్ సెప్టెంబర్ 22, 2026న టోచిగి ప్రిఫెక్చర్‌లోని సానో అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. జపాన్ క్రికెట్ అసోసియేషన్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ ప్రత్యేక మ్యాచ్‌ను ప్రకటించాయి. భారత పురుషుల క్రికెట్ జట్టు ఈ నెలలో ఆసియా క్రీడల కోసం జపాన్‌కు వెళ్లనుంది, కానీ దానికి ముందు జరిగే ఈ మ్యాచ్ చాలా ప్రత్యేకమైనది. టీమిండియా జపాన్‌తో తొలిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడనుంది. ప్రపంచంలోని అత్యంత బలమైన క్రికెట్ జట్లలో ఒకటైన భారత్, జపాన్‌లో క్రికెట్‌కు కొత్త రూపునివ్వడంలో కీలక పాత్ర పోషించగలదు. జపాన్ క్రికెట్ అసోసియేషన్ ఆ దేశంలో క్రికెట్‌ను అభివృద్ధి చేయడానికి, దాని ప్రాచుర్యాన్ని పెంచడానికి చాలా కాలంగా కృషి చేస్తోంది. అందువల్ల భారత జట్టుతో జరిగే మ్యాచ్ స్థానిక ఆటగాళ్లకు, క్రికెట్ అభిమానులకు ఓ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. భారత్, జపాన్ మధ్య జరిగే ఈ మ్యాచ్ 'స్పోర్ట్ 75' చొరవలో భాగంగా జరిగే తొలి ఈవెంట్. క్రీడల ద్వారా ఇరు దేశాల మధ్య ప్రజల సంబంధాలను, సహకారాన్ని ప్రోత్సహించడమే ఈ చొరవ లక్ష్యం. 2036 ఒలింపిక్, పారాలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలన్న భారత ఆకాంక్షను కూడా పరిగణనలోకి తీసుకుంటూ, క్రీడా రంగంలో పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు భారత్, జపాన్ అగ్ర నాయకత్వం మధ్య కుదిరిన ఒప్పందంలో ఈ చొరవ ఒక భాగం. ఈ మ్యాచ్ భారత క్రికెట్‌కు ఓ ముఖ్యమైన సందర్భమని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అభివర్ణించారు. జపాన్‌లో భారత జట్టు పాల్గొనడం కొత్త ప్రేక్షకులను చేరుకోవడానికి ఓ అవకాశమని ఆయన అన్నారు. చేయడానికి జపాన్ క్రికెట్ అసోసియేషన్‌తో కలిసి పనిచేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

# నా వ్యాఖ్యలు స్పీకర్ ను ఉద్దేశించి చేసినవి కావు

## శాసనసభ ఘటనపై తాతా మధు వివరణ

హైదరాబాద్,

తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సోమవారం (సెప్టెంబర్ 07) చోటుచేసుకున్న పరిణామాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వివరణ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి తాను మాట్లాడిన మాటలను తనకు ఆపాదిస్తున్నారని పేర్కొంటూ.. ఈ విషయంపై తన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక కీలక ప్రకటన చేశారు. శాసనసభలోకి వెళ్లే సమయంలో మహిళా శాసనసభ్యులతో పాటు తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో తోపులాట, ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయని ఎమ్మెల్సీ తాతా మధు చెప్పారు. ఈ క్రమంలో తనపై కూడా దాడి జరిగిందని, తన షర్టు, ఫ్యాంటు లాగేందుకు, గొంతు నొక్కేందుకు ప్రయత్నించినట్లు అనిపించిందని పేర్కొన్నారు. కొంతమంది తనను దుర్భాషలాడినట్లు పేర్కొన్నారు. ఈ పరిణామాలతో తీవ్ర ఆవేదనకు గురై.. తనపై దాడి చేసింది ఎవరు? తన షర్టు లాగేందుకు ఎవరు ప్రయత్నించారు? అలా చేయమని ఎవరు ఆదేశించారు? అంటూ తాను ప్రశ్నించినట్లు తాతా మధు వివరించారు. అయితే ఈ వ్యాఖ్యలను స్పీకర్‌ను ఉద్దేశించి చేసినవిగా భావించడం సరికాదని స్పష్టం చేశారు.స్పీకర్ వ్యవస్థ పట్ల, వ్యక్తిగతంగా స్పీకర్ పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని తాతా మధు తెలిపారు. స్పీకర్‌ను ఉద్దేశించి తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు. ఒకవేళ తన వ్యాఖ్యల్లో ఏదైనా స్పీకర్‌ను ఉద్దేశించినట్లు భావిస్తే.. ఆ మాటలను ఉపసంహరించుకుంటున్నానని, అందుకు విచారం వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు. శాసనసభలోకి వెళ్లే సమయంలో తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యంగా మహిళా శాసనసభ్యులతో పోలీసులు వ్యవహరించిన తీరుపై తాతా మధు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా శాసనసభ్యులతో తోపులాట జరిగిందని, వారి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా తమ సీనియర్ నాయకులను పోలీసులు అక్కడి నుంచి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులతో వ్యవహరించే విషయంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.శాసనసభ్యులపై జరిగినట్లు పేర్కొన్న పరిణామాలపై ప్రభుత్వం స్పందించాలని తాతా మధు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాను మాట్లాడిన వ్యాఖ్యలపై ఏర్పడిన వివాదం కంటే.. శాసనసభలో చోటుచేసుకున్న అసలు పరిణామాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తాతా మధు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల పట్ల జరిగిన ఘటనలపై సమగ్రంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.శాసనసభలో చోటుచేసుకున్న పరిణామాలపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. తాతా మధు ఇచ్చిన తాజా వివరణ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# పోలీస్ స్టేషన్‌లో యువకుడి హైడ్రామా..

## పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని పరుగులు..!

## మెదక్ జిల్లా రామాయంపేటలో ఘటన

హైదరాబాద్,

మెదక్ జిల్లా రామాయంపేటలో తీవ్ర కలకలం రేపే ఘటన చోటుచేసుకుంది. ఓ యువకుడు పోలీస్ స్టేషన్‌లోనే పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గాప్రసాద్ అనే యువకుడు గత కొద్దిరోజులుగా ఓ యువతిని వేధిస్తున్నాడనే ఆరోపణలపై రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో పోలీసుల చర్యలపై భయాందోళనకు గురైన యువకుడు తీవ్ర నిర్ణయం తీసుకున్నాడు. పెట్రోల్‌తో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన దుర్గాప్రసాద్.. అక్కడే తనపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. మంటలను గమనించిన పోలీసులు వెంటనే అప్రమత్తమై యువకుడిని రక్షించే ప్రయత్నం చేశారు. అనంతరం తీవ్ర గాయాలతో అతడిని రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం దుర్గాప్రసాద్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఆస్పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. యువకుడు పోలీస్ స్టేషన్‌లోకి పెట్రోల్‌తో ఎలా వచ్చాడు? ఘటనకు ముందు ఏం జరిగింది? కేసు నమోదు చేసిన తర్వాత అతడికి పోలీసుల నుంచి ఎలాంటి చర్యలు ఎదురయ్యాయి? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. రామాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# హక్కుల కోసం ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?

## మహిళా ఎమ్మెల్యేలు అని చూడకుండా దారుణం

## జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లారు: సబిత

హైదరాబాద్,

అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసులు ప్రవర్తించిన తీరుపై అభ్యంతరకరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది కేవలం తమకు జరిగిన పరాభవం కాదని, మొత్తం తెలంగాణ మహిళా సమాజానికి జరిగిన తీవ్ర అవమానమని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ 1,000 రోజుల విఫల పాలనను నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి తరలివచ్చిన తమను పోలీసులు అమానుషంగా అడ్డుకున్నారని, మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని ఈడ్చుకెళుతూ, చీరలు లాగుతూ విచక్షణారహితంగా ప్రవర్తించారని ఆరోపించారు. "సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని పోలీసులు లాగుతుంటే, కేటీఆర్ సమయానికి వచ్చి అడ్డుకోకపోయి ఉంటే మమ్మల్ని అక్కడే పడేసి తొక్కేసేవారు.. కేటీఆర్ రావడంతోనే మేము ప్రాణాలతో బయటపడ్డాం" అని సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే గొంతు నొక్కడం, బట్టలు లాగడం, దాడికి దిగడం ఏ రకమైన ప్రజాపాలన అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం... నేడు ప్రజాప్రతినిధులైన మహిళలకే రక్షణ లేకుండా చేస్తోందని దుయ్యబట్టారు. హక్కుల కోసం ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తూ, అక్రమ అరెస్టులతో గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తిరుపతికి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్..!

అమరావతి

తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులకు, కర్ణాటక–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే వారికి భారతీయ రైల్వే శాఖ తీపి కబురు అందించింది. కర్ణాటకలోని శివమొగ్గ టౌన్ నుండి బెంగళూరు మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతికి నూతన 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' రైలును ప్రారంభించాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. ఓ ఎంపీ అభ్యర్థన మేరకు రైల్వే బోర్డు సానుకూలంగా స్పందించింది. ఈ ప్రతిపాదనతో ఏపీలో మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. శివమొగ్గ పట్టణం, తిరుపతి మధ్య బెంగళూరు మీదుగా కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అభ్యర్థనకు రైల్వే బోర్డు సానుకూలంగా స్పందించింది.

# మ్యాట్రిమోనీ పేరుతో భారీ మోసాలు

## ఫ్రాక్ మ్యాట్రిమోనీతో డబ్బులు వసూలు




హైదరాబాద్,

పెళ్లి కుదరాలి.. పిల్లల జీవితం బాగుండాలి.. అనే తల్లిదండ్రుల ఆశ పడుతుంటారు. తమ స్థాయికి మించి కూడా మంచి సంబంధాల కోసం వెతుకుతుంటారు. బంధువులు తెలిసిన వారితో పాటు ఇటీవల కాలంలో మ్యాట్రీమోనీలను కూడా ఆశ్రయిస్తున్నారు. అయితే తల్లిదండ్రుల ఆశను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే నల్గొండ జిల్లాలో వెలుగు చూసింది. మీ అమ్మాయికి పెళ్లి సంబంధం చూస్తున్నారా? పెళ్లి కుదిరిందానండీ.. మాది పలానా మ్యాట్రీమోనీ.. మీ అమ్మాయికి తగిన సంబంధాలు మావద్ద ఉన్నాయి. అబ్బాయి ప్రొఫైల్ పెట్టామంటారా.. అంటూ కేటుగాళ్లు ఫోన్ లో అడుగుతారు. తల్లిదండ్రులు ఆసక్తి చూపగానే వెంటనే వాట్సాప్‌లో ఓ అందమైన అబ్బాయి ఫొటో.. దాంతోపాటు ఆకట్టుకునే ప్రొఫైల్ పంపిస్తారు. ఎన్ఆర్ఐ.. డాక్టర్.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. భారీ జీతం.. కోట్ల విలువైన ఆస్తులు అంటూ ప్రొఫైల్‌ను నమ్మేలా చేస్తారు. అబ్బాయి నచ్చాడని చెప్పగానే అసలు కథ మొదలవుతుంది. అబ్బాయి నచ్చాడని చెప్పగానే అసలు కథ మొదలవుతుంది. మీ పేరు రిజిస్టర్ చేయాలంటే రూ.5 వేలు పంపండి. అబ్బాయి తల్లిదండ్రుల ఫోన్ నంబర్ ఇస్తాం. మరికొన్ని మంచి ప్రొఫైల్స్ కూడా పంపిస్తాం అంటూ నమ్మిస్తారు. పెళ్లి సంబంధం కుదిరే ఆశతో తల్లిదండ్రులు డబ్బులు పంపిస్తారు. డబ్బులు అందిన కొద్దిసేపటికే అబ్బాయి తల్లిదండ్రుల పేరుతో ఓ ఫోన్ నంబర్ ఇస్తారు. కానీ ఆ నంబర్‌కు కాల్ చేస్తే.. "ఈ నంబర్ ప్రస్తుతం పనిచేయడం లేదు" అనే సమాధానం వస్తోంది. మ్యాట్రిమోనీకి ఫోన్ చేస్తే.. స్విచ్ఛాఫ్ వస్తుంది. వాట్సాప్‌లో పంపిన ప్రొఫైల్ లేదు.. ఫోన్ కాల్ చేసిన వ్యక్తి లేడు.. డబ్బులు మాత్రం తిరిగి రాక తల్లిదండ్రులు సైబర్ కేటుగాళ్ల చేతిలో మోసపోతున్నారు.

వీటితోపాటు మరో తరహాలోనూ ఈ మోసాలు జరుగుతున్నాయి. ముందుగా పేరున్న మ్యాట్రిమోనీ సంస్థల్లో కొంత మొత్తాన్ని చెల్లించి.. అక్కడి ప్రొఫైల్స్‌ను పరిశీలిస్తారు. పక్కా వ్యూహంతో వారికి నచ్చిన ప్రొఫైల్స్ పట్టుకుని వేటకు బయలు దేరుతారు. ఎక్కువ కాలంగా సంబంధం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు.. వయసు దాటిపోతున్న యువతీ యువకులు.. రెండో పెళ్లి కోసం చూస్తున్నవారు.. ఇలా ప్రత్యేకంగా టార్గెట్ చేసుకుంటారు. ఆ తర్వాత తామే మ్యాట్రిమోనీ నిర్వాహకులమని పరిచయం చేసుకుని.. మీకు మంచి సంబంధం కుదురుస్తాం అంటూ రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు అడ్వాన్స్ తీసుకుంటారు. డబ్బులు చేతికి వచ్చాక ఫోన్ ఎత్తరు. ఒకవేళ ఎత్తినా.. సంబంధం మాట్లాడుతున్నాం.. కొంత సమయం పడుతుంది అంటూ కాలయాపన చేస్తారు. చివరకు పూర్తిగా అందుబాటులో లేకుండా పోతారు. మ్యాట్రిమోనీ సంస్థల పేరుతో మోసగాళ్లు పక్కా వ్యూహంతో బాధితులను మోసం చేస్తున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.5 వేలు.. రూ.10 వేలు మాత్రమే తీసుకుంటారు. బాధితులు కూడా "ఇంత చిన్న మొత్తానికి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. కానీ ఇలాంటి వాళ్లు పదుల సంఖ్యలో.. వందల సంఖ్యలో కుటుంబాలను టార్గెట్ చేస్తే.. అదే పెద్ద మొత్తంగా మారుతుంది. ఈ తరహా మ్యాట్రిమోనీ కాల్స్ ఉమ్మడి నల్లగొండ, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాల నుంచి వస్తున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. చిన్న మొత్తాల్లోనే మోసం చేస్తుండటంతో చాలామంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు. అందుకే బయటకు కనిపించే కేసుల కంటే.. వాస్తవంగా మోసపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందనే అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మోసాలపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.మ్యాట్రిమోనీ పేరుతో ఫోన్ వస్తే వెంటనే నమ్మొద్దని పోలీసులు, సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. సంస్థ పూర్తి వివరాలు తెలుసుకోవాలనీ, కార్యాలయ చిరునామా, సంప్రదింపు వివరాలు పరిశీలించాలనీ సూచిస్తున్నారు గుర్తింపు లేని వ్యక్తిగత నంబర్లకు డబ్బులు పంపకూడదనీ, అబ్బాయి, కుటుంబ సభ్యుల వివరాలను స్వతంత్రంగా తెలుసుకోవాలని, ఫొటోలు, ఉద్యోగం, ఆస్తుల వివరాలను మాత్రమే నమ్మకూడదనీ సైబర్ నిపుణులు చెబుతున్నారు తొందరపెట్టి డబ్బులు అడిగితే అప్రమత్తం కావాలనీ, మోసం జరిగితే చెల్లింపు వివరాలు, ఫోన్ నంబర్లు, వాట్సాప్ చాట్స్, ప్రొఫైల్ ఫొటోలు భద్రపరచాలనీ సూచిస్తున్నారు.

# వృద్ధ మహిళపై సీఐ దురుసు ప్రవర్తన

## మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

అమరావతి

చీరాల టూటౌన్ సీఐ శశికుమార్ కార్డన్ సెర్చ్ నిర్వహిస్తూ ఓ ఇంటి బయట వృద్ధురాలితో అసభ్యంగా ప్రవర్తించడం, దూషించడంపై సర్వత్రా విమర్శలు చెలరేగుతున్నాయి. సీసీ కెమెరాలో నమోదైన ఈ దశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ హల్‌చల్ చేస్తున్నాయి. చట్టప్రకారం, నైతికంగా ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదంటూ ప్రజా సంఘాల నేతలు మండిపడుతున్నారు.బాపట్ల జిల్లా చీరాల రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్‌లో తాజాగా చోటుచేసుకున్న ఘటన పోలీసు శాఖ ప్రతిష్టపై మరోసారి చర్చకు దారితీసింది. ఎస్టీ ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ఓ వృద్ధ మహిళతో రెండో పట్టణ సీఐ శశికుమార్ వ్యవహరించిన తీరుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సెప్టెంబర్ 6వ తేదిన ఆదివారం కార్డన్ సెర్చ్ సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. వైరల్‌గా మారిన వీడియోలో సీఐ శశికుమార్ వృద్ధ మహిళతో దురుసుగా మాట్లాడుతున్న దృశ్యాలు, అభ్యంతరకరమైన పదజాలంతో సంభాషిస్తున్నట్లు కనిపించే, వినిపించే దృశ్యాలు పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలలో మరింత అపనమ్మకాన్ని కలిగించేలా ఉన్నాయి. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం పేరుతో కొంతమంది పోలీసులు వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయంగా ఉంటోంది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారి ఒక వృద్ధ మహిళతో దురుసుగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడం తీవ్ర విమర్శలకు కారణమవుతోంది. పోలీస్‌శాఖ శాంతిభద్రతల పరిరక్షణ కోసం కార్డన్ సెర్చ్ లు నిర్వహించే హక్కు ఉన్నప్పటికీ, ఆ సమయంలో పౌరుల, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించే అధికారం ఏ చట్టం ఇవ్వలేదు. పోలీసు నియమావళి ప్రకారం ప్రజలతో, ముఖ్యంగా బలహీన వర్గాలు, వృద్ధులతో సంయమనంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలి. డ్యూటీలో ఉండి కూడా దురుసుగా, అసభ్యంగా ప్రవర్తించిన అధికారులపై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇలాంటి ఘటనలపై బాపట్ల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ లేదా ఇతర ఉన్నతాధికారులకు సాక్ష్యాలతో కూడిన వీడియో, లేదా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసి న్యాయం కోరవచ్చు. పోలీసులు బూతులు తిట్టడం లేదా అసభ్య పదజాలం ఉపయోగించడం చట్టప్రకారం, నైతికంగా ఏమాత్రం సరైనది కాదు. భారత రాజ్యాంగం, చట్టాలు పౌరుల ఆత్మగౌరవానికి రక్షణ కల్పిస్తాయి. నిందితులతో లేదా సామాన్య ప్రజలతో మాట్లాడేటప్పుడు పోలీసులు గౌరవప్రదంగా ప్రవర్తించాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. పోలీస్ మాన్యువల్, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, డ్యూటీలో ఉన్న ఏ పోలీస్ అధికారి కూడా పౌరులను దూషించడం, అవమానించడం చేయకూడదు. ఎవరైనా వ్యక్తిని పబ్లిక్‌గా బూతులు తిడితే లేదా అవమానిస్తే భారతీయ న్యాయ సంహిత, ఇతర నిబంధనల ప్రకారం అది నేరంగా పరిగణించబడుతుంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారిని లేదా రోడ్డుపై వెళ్లే వాహనదారులను బూతులు తిట్టడం మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది. ఒకవేళ పోలీసులు అలా ప్రవర్తిస్తే సదరు పోలీస్ అధికారిపై ఉన్నత అధికారులు డిఎస్‌పి, ఎస్‌పికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు.

# జేఎన్టీయూలో విద్యార్థుల మధ్య ఘర్షణలు..

హైదరాబాద్

హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల మధ్య వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. గురువారం రాత్రి తీజ్ వేడుకల్లో ఓ విద్యార్థిపై దాడిచేయడంతో ఘర్షణగా మారింది. అనంతరం గౌతమి, మంజీరా హాస్టళ్లలోని విద్యార్థులు కర్రలతో పరస్పరం దాడిచేసుకున్నారు. దీంతో జేఎన్టీయూ రణరంగాన్ని తలపించింది. ఈ ఘటనతో మిగతా విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. హాస్టల్ సిబ్బంది ప్రిన్సిపాల్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన అక్కడకు చేరుకుని విద్యార్థులను నిలువరించారు. విషయం తెలుసుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు.. హుటాహుటిన అక్కడకు చేరుకుని పరిస్థితి అదుపు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# చంద్రబాబు అపర భగీరథుడు:

## మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ

అమరావతి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ అపర భగీరథుడిగా అభివర్ణించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం జలాలను మళ్లించి ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని చంద్రబాబు సస్యశ్యామలం చేశారని ప్రశంసించారు. కాకినాడ జిల్లా కత్తిపూడి సమీపంలో పోలవరం ఎడమ కాలువ జలాలకు ఈరోజు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వర్మ... చంద్రబాబు చేపట్టిన పాదయాత్రలోనే పురుషోత్తపట్నం ప్రాజెక్టు ఆలోచన రూపుదిద్దుకుందని గుర్తుచేశారు. ఆ తర్వాత రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేశారని, పిఠాపురంలోనే దీనికి శంకుస్థాపన జరిగిందని వివరించారు. ఈ ప్రాజెక్టు పనులను అడ్డుకోవడానికి, నిలిపివేయడానికి గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏకంగా కేంద్రానికి లేఖలు రాశారని మండిపడ్డారు. గతంలో పట్టిసీమ ప్రాజెక్టును తలపెట్టినప్పుడు జగన్ మోహన్ రెడ్డి వెకిలి నవ్వులు నవ్వారని, సుజల స్రవంతి ప్రాజెక్టును సైతం అడ్డుకుని ఉత్తరాంధ్రకు తీవ్ర ద్రోహం చేశారని నిప్పులు చెరిగారు. చంద్రబాబుకు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న అసూయతోనే పురుషోత్తపట్నం పనులను వైసీపీ హయాంలో పక్కనబెట్టారని విమర్శించారు. పురుషోత్తపట్నం ప్రాజెక్టు వల్ల ఏలేరు ఆయకట్టు పరిధిలోని ఐదు నియోజకవర్గాల రైతులకు నిరంతర సాగునీరు అందుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాల్లో రెండు పంటలకు అవసరమైన నీరు సమకూరుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పురుషోత్తపట్నం నుంచి పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా 3,400 క్యూసెక్కుల నీరు అనకాపల్లికి చేరుకుందని, గ్రావిటీ ద్వారా తుని ప్రాంతానికి కూడా సాగునీరు సమృద్ధిగా వెళ్తోందని తెలిపారు.

# అమరావతిపై నాకు అభ్యంతరం లేదు..

## మా పార్టీ సీఎం అభ్యర్థి నేను కాదు

## ఆ రెండు ముమ్మాటికీ ఫ్యాక్షన్ పార్టీలే..

## ప్రజలకు గోరంత, తమకు కొండంత

## విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

అమరావతి,

"అమరావతిని రాజధానిగా ఒప్పుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.. మనకు ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాష్ట్ర రాజధానిగా అంగీకరించి తీరాల్సిందే" అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించిన ఆయన... భవిష్యత్ కార్యాచరణపై మీడియాతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పి అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని.. ఏపీని రూ. 12 లక్షల కోట్ల అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకే తమ కొత్త పార్టీ ఉద్భవిస్తోందని స్పష్టం చేశారు. కేవలం రెడ్డి, కమ్మ సామాజిక వర్గాల వారే సీఎం స్థానంలో ఉండాలా? ఆయన ప్రశ్నించారు. బీసీలతో సహా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తామని... తమ పార్టీలో ఏకంగా 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో ఆయన మరొక సంచలన ప్రకటన చేశారు. తన పార్టీకి తాను సీఎం అభ్యర్థిని కాదని స్పష్టం చేశారు. బాల్ థాకరే తరహాలో కేవలం 'మెంటర్' గా మాత్రమే దిశానిర్దేశం చేస్తానని తేల్చిచెప్పారు. తన కుటుంబ సభ్యులు ఎవరూ కూడా పదవుల్లో ఉండరని స్పష్టం చేశారు. రాష్ట్రం విడిపోయినప్పుడు రూ. 1.02 లక్షల కోట్లుగా ఉన్న అప్పులు, గత 12 ఏళ్ల పాలనలో రూ. 12 లక్షల కోట్లకు ఎలా చేరాయని... ఆ సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్లిందని ప్రశ్నించారు. విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఇంటి అద్దెలను అదుపులోకి తీసుకురావడమే తమ పార్టీ ప్రధాన ధ్యేయమని వెల్లడించారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరికి నిరసనగా.. మహిళా శాసనసభ్యులపై అనుచిత ప్రవర్తనకు నిరసనగా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో జాన్సన్ నాయక్ గారి ఆధ్వర్యంలో మహిళలతో భారీ నిరసన

**జన్నారం ప్రతినిధి : అర్జున్ సమాచారం సెప్టెంబర్ 8:**

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రానివ్వకుండా పోలీసులతో అడ్డుకోవడంతో పాటు, మహిళా శాసనసభ్యుల పట్ల అనుచితంగా వ్యవహరించిన కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారి ఆధ్వర్యంలో ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో మహిళలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ గారు





మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ప్రజల గొంతుకగా నిలిచే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ముఖ్యంగా మహిళా శాసనసభ్యుల పట్ల అనుచితంగా వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల గొంతును అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు, ప్రజల సమస్యలను శాసనసభలో ప్రస్తావించే హక్కు ఉందని, ఆ హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదని అన్నారు. ముఖ్యంగా మహిళా శాసనసభ్యుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరమని, మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. మహిళా ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. మహిళా శాసనసభ్యుల పట్ల అనుచితంగా వ్యవహరించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల అమలుపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఖానాపూర్ నియోజకవర్గ మహిళా నేతలు మాజీ ప్రజా ప్రతినిధులు. మహిళలు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుశీల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**అర్జున్ సమాచారం । సెప్టెంబర్ 8 । మంథని**

మంథని పట్టణంలో తన సమీప బంధువు సోదరి చౌదరి సుశీల మృతి చెందడంతో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, సుశీల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం సుశీల అంతిమయాత్రలో పాల్గొన్న పుట్ట మధూకర్, పాడె మోసి ఆమెకు తుది వీడ్కోలు పలికారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి మనోధైర్యం కల్పించారు.

## సుశీల కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**అర్జున్ సమాచారం । సెప్టెంబర్ 8 । . డెస్క్**





రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు నవీన్ గౌడ్ నానమ్మ స్వర్గీయ మోత్కూరి సుశీల మృతి చెందడంతో కాంగ్రెస్ నాయకులు ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోత్కూరి అవినాష్ గౌడ్, నవీన్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ సుశీల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోరుకొప్పుల తులసి రామ్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చన్న, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, నాయకులు బర్ల శ్రీనివాస్, రత్నాపూర్ మాజీ సర్పంచ్ కెక్కర్ల శ్రీనివాస్, మారగొండ సంతోష్, జీకే యాదవ్ తదితరులు పాల్గొని సుశీలకు నివాళులర్పించారు.

## లద్నాపూర్ ఆలయ కమిటీ చైర్మన్‌గా బర్ల శ్రీనివాస్



**అర్జున్ సమాచారం । సెప్టెంబర్ 8 । డెస్క్**

లద్నాపూర్ శ్రీ గోదా రంగనాయక స్వామి, దాసాంజనేయ స్వామి దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్‌గా బర్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బర్ల శ్రీనివాస్‌ను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తులసి రామ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట చంద్రయ్య పటేల్, బుద్ధార్థి బుచ్చయ్య పటేల్, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మడ్డి రాజ్ కుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడుత శంకర్ యాదవ్, పెరుమళ్ళ ప్రసాద్ గౌడ్, కెక్కర్ల రాజేందర్, తాటి సతీష్, తాటి శ్రీనివాస్, బొంతల సది తదితరులు పాల్గొని బర్ల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మూడవ జాతీయ లోక్ ఆదలాత్ నిర్వహించడం కోసమ్ మీడియా సమావేశం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 8::**

గౌరవనీయులైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి సి. రత్న పద్మావతి గారు మరియు × అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి సునీత రవీంద్ర రెడ్డి గారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి సరిత మట్ట గారు మూడవ జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 12, 2026న జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో నిర్వహించనున్న మూడవ జాతీయ లోక్ అదాలత్ ఏర్పాట్లు, పరిష్కరించనున్న కేసుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఙూూా కార్యదర్శి మాట్లాడుతూ, న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అంగీకారం, రాజీ మరియు సామరస్యపూర్వక పరిష్కారం ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఒక సమర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. రాజి మార్గమే రాజా మార్గంగా లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు సమయం, న్యాయవ్యయం ఆదా కావడంతో పాటు, దీర్ఘకాలిక న్యాయపరమైన వివాదాలకు సత్వర పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మూడవ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి అనుకూలమైన సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ క్లెయిమ్ (వీఎూ), కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులు తదితర కేసులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, చట్టపరంగా రాజికి అవకాశం ఉన్న ఏడు సంవత్సరాల వరకు శిక్ష విధించదగిన క్రిమినల్ కేసులను కూడా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారం కక్షిదారుల పరస్పర అంగీకారంతోనే జరుగుతుందని, ఇరుపక్షాలు తమ వివాదాన్ని రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని ఆమె సూచించారు. తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలనుకునే కక్షిదారులు సంబంధిత న్యాయస్థానాన్ని లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి, తమ కేసు లోక్ అదాలత్‌లో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కక్షిదారులు ఇరుపక్షాల అంగీకారంతో సెప్టెంబర్ 12, 2026న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌కు హాజరై కేసులను పరిష్కరించుకోవాలని ఙూూా కార్యదర్శి కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను సత్వరంగా పరిష్కరించుకోగలరని ఆమె విజ్ఞప్తి చేశారు.

## గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు దేవాపూర్ పోలీసుల ముందస్తు చర్యలు

**అర్జున్ సమాచారం సెప్టెంబర్ 8 బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా రౌడీ షీటర్ అయిన పొట్ట శ్రీనివాసరావు ను దేవాపూర్ పోలీసులు ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా, ప్రజా శాంతి మరియు శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శ్రీనివాసరావును బైండోవర్ చేసి, శాంతి భద్రతలను కాపాడుతూ మంచి ప్రవర్తనతో ఉండాలని హెచ్చరించారు. పండుగలు, ప్రజా సమావేశాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై దేవాపూర్ పోలీసులు కఠినమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా నిర్వహించుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని దేవాపూర్ ఎస్సై ఏ గంగారం కోరారు.




## సభలో క్షమాపణ చెప్తారనుకున్నా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**హైదరాబాద్:అర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 8.**

సోమవారం నిన్న జరిగిన సంఘటన పై సభలో క్షమాపణ చెప్తారు అనుకున్నాం. వాస్తవానికి మైక్ ఇవ్వద్దు . నేను స్పీకర్ గా నాలుగు వైపుల చూస్తున్న. ప్రజా స్వామ్య బద్ధంగా ఉండాలి అనేది నా ఆలోచన అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నిరు. మంగళవారం అయన మీడియాతో మాట్లాడారు. హరీష్ కి మైక్ ఇస్తే క్షమాపణ చెప్తారు అనుకున్న. కానీ డైవర్షన్ చేసే పనిలో ఉన్నారు. అందుకే కోపం అవ్వాల్సి వస్తుంది. కడియం శ్రీహరి నీ ప్యానెల్ స్పీకర్ గా పెడుతున్నాం. సబితమ్మ కి నాకు గతంలో యుద్ధం జరిగేది. కానీ అప్పట్లో మేం ఎప్పుడూ అలా మేం అనుకోలేదు. హరీష్ పదేళ్లు సభలో మంత్రిగా చేశారు. ఆయన కూడా కనీసం రెస్పాండ్ కాకుంటే ఎలా అని ప్రశ్నించారు. స్పీకర్ పరిధి కాదు అంటే ఎలా . పబ్లిక్ గార్డెన్స్ నుండి మా పరిధే. నేనే చర్యలు తీసుకోవచ్చు. కౌశిక్ రెడ్డి నీ.. ఇద్దరు ఎమ్మెల్సీ లను సస్పెండ్ చేసి పంపవచ్చు. కానీ అలా చేయడం పద్ధతి కాదు. కేటీఆర్..కౌశిక్ రెడ్డి పోలీసులను కొట్టే వీడియో లు కనిపించాయి. మహిళా ఎమ్మెల్యేల ఇష్యూ లో సీఎం కూడా సీరియస్ గా ఉన్నారు. నివేదిక తెప్పించి చర్యలు తీసుకుంటాం. కేసీఆర్ పెట్టిన సభ నిబంధనలు మేం అమలు చేస్తున్నాం. వాళ్ళు పెట్టిన రూల్స్ ఇదవి. రాహుల్ గాంధీ ప్లకార్డులు తీసుకుని వెళ్తే స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లకార్డులు ఇచ్చేశారు రాహుల్ గాంధీ. సభ ప్రారంభం అవ్వడానికి ముందు ఎల్పీ నేతలకు కాల్ చేస్తా. కేసీఆర్ కి ఫోన్ చేసి మాట్లాడినా. సభకు రండి అని చెప్పా. ఆరోగ్యం సహకరించట్లేదు అని చెప్పారు. ప్యానెల్ స్పీకర్ గా కడియం ను పెడుతున్నాం. ఇవాళ నేను సభకు దూరంగా ఉంటున్నానని అన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిన్నారి సోమిడి నిషిరకు చోటు

**వివిధ అంశాలను అలవోకగా చెప్పిన ప్రతిభకు అరుదైన గుర్తింపు**

**అర్జున్ సమాచారం సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా. డెస్క్**

పెద్దపల్లి పట్టణానికి చెందిన చిన్నారి సోమిడి నిషిర తన అసాధారణ ప్రతిభతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి అరుదైన ఘనత సాధించింది. చిన్న వయసులోనే శ్లోకాలు, తెలుగు--ఇంగ్లీష్ రైమ్స్, మానవ శరీర భాగాలు తదితర అంశాలను అలవోకగా, స్పష్టంగా చెప్పి తన ప్రతిభను చాటిన నిషిరకు ఈ విశిష్ట గుర్తింపు లభించింది. చిన్నారి నిషిర ప్రతిభను గుర్తించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకులు ఆమె పేరును రికార్డ్స్‌లో నమోదు చేసి అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి చిన్నారి నిషిరకు అవార్డును అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయసులోనే ప్రతిష్టాత్మక రికార్డులో చోటు సంపాదించడంపై నిషిర కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చిన్నారి మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నిషిర సాధించిన ఘనతపై ఆమె తల్లి సోమిడి షాలిని నటరాజ్, నానమ్మ మహేశ్వరి, తాత, అమ్మమ్మ అక్కపాక తిరుపతి--మమతతో పాటు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ చిన్నారిని అభినందించారు. చిన్నారి నిషిర ప్రతిభకు లభించిన ఈ అరుదైన గుర్తింపు ఆమెకు మరింత ప్రోత్సాహాన్ని అందించి, భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సృష్టించేందుకు దోహదపడుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.



## ప్రక్రియలో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లపై పకడ్బందీగా విచారణ చేపట్టాలి

**జగిత్యాల జిల్లా ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 8::**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ప్రక్రియలో భాగంగా గుర్తించిన లిలిఅనామలీస్ (ూఅశీఘ్రశ్రీఅవం), నో మ్యాపింగ్ ఓటర్ల కేసులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పకడ్బందీగా హియరింగ్ నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ూ×= ప్రక్రియ నిర్వహణపై సంబంధిత జు=ాలు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల వివరాల పరిశీలన సందర్భంగా గుర్తించిన అనామలీస్, నో మ్యాపింగ్ కేసులను పూర్తిస్థాయిలో పరిశీలించి, సంబంధిత ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రతి కేసుకు సంబంధించి నిర్దేశిత విధివిధానాల ప్రకారం హియరింగ్ నిర్వహించాలని, హియరింగ్ సమయంలో ఓటర్లు సమర్పించే ఆధారాలు, వివరాలను సమగ్రంగా పరిశీలించి, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు అనవసరంగా తొలగించబడకుండా, అదే సమయంలో అర్హత లేని లేదా తప్పులున్న నమోదులు కొనసాగకుండా చట్టబద్ధమైన విధానంలో పూర్తి పారదర్శకతతో ూ×= ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు ప్రక్రియలో ప్రతి దశను పకడ్బందీగా పూర్తి చేయడంతో పాటు, నోటీసుల జారీ, హియరింగ్స్ నిర్వహణ, ఓటర్లు సమర్పించిన ఆధారాల పరిశీలన, తీసుకున్న నిర్ణయాలు తదితర వివరాలను నిర్దేశిత విధానం ప్రకారం నమోదు చేయాలని జు=ాలు, ూజు=ాలకు సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి కేసును జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ూ×= ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA







# బాలయ్యకు విలన్‌గా మంచు మనోజ్..

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హీరోగా, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'దాదా' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'వీరసింహారెడ్డి' సూపర్ హిట్ కావడంతో.. వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ రెండో సినిమాపై అభిమానుల్లో మరింత హైప్ క్రియేట్ అయింది. ఇప్పటికే విడుదలైన 'దాదా' టైటిల్ గ్లింప్స్ బాలయ్య అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇందులో బాలకృష్ణను 'కింగ్ ఆఫ్ ఖయాస్' అంటూ రెట్రో మాస్ అవతార్‌లో చూపించిన తీరు సినిమాపై అంచనాలను మరింత పెంచింది. అయితే ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికరమైన అప్‌డేట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

'దాదా' సినిమాలో మంచు మనోజ్ కీలకమైన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా మేకర్స్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆయన నెగెటివ్ షేడ్స్ ఉన్న అత్యంత పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బాలకృష్ణకు ప్రత్యర్థిగా మనోజ్ క్రూరమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారనే సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఇప్పటికే 'మిరాయ్'లో నెగెటివ్ షేడ్స్ పాత్రలో మెప్పించిన మంచు మనోజ్.. ఇప్పుడు మరోసారి విలన్ అవతారంలో ప్రేక్షకులను ఆకట్టుకోబోతుండటం విశేషంగా మారింది. దర్శకుడు గోపీచంద్ మలినేని తెలిపిన వివరాల ప్రకారం.. 'దాదా'లో మంచు మనోజ్‌ను ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని సరికొత్త లుక్‌లో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఆయన పాత్రలో క్రూరత్వం, పవర్, ఇంటెన్స్‌నెస్ ఉండేలా క్యారెక్టరైజేషన్‌ను డిజైన్ చేసినట్లు టాక్.






# షారుఖ్ ఖాన్ 'కింగ్'లో మరో క్రేజీ కాంబో..

బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆయన హీరోగా తెరకెక్కుతున్న స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'కింగ్' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్, గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు ఈ చిత్రంతో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ తొలిసారి వెండితెరపై అడుగుపెడుతుండటంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ఇప్పటికే స్టార్ కాస్టింగ్‌తో హైప్ తెచ్చుకున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా మరో ఆసక్తికరమైన వార్త బాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. ప్రముఖ నటులు రాణి ముఖర్జీ, అభిషేక్ బచ్చన్ 'కింగ్'లో కలిసి కనిపించబోతున్నారనే టాక్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మీడియా కథనాల ప్రకారం.. 'కింగ్' సినిమాలో రాణి ముఖర్జీ, అభిషేక్ బచ్చన్‌లను ఒక జోడీగా చూపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. రాణి, అభిషేక్ గతంలో పలుమార్లు కలిసి నటించారు. 'బంటీ ఔర్ బబ్లీ', 'కభీ అల్విదా నా కెహ్నా', 'లాగా చునరీ మే దాగ్' వంటి సినిమాల్లో వీరిద్దరి కాంబినేషన్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'బంటీ ఔర్ బబ్లీ'లో వీరి కెమిస్ట్రీకి మంచి స్పందన లభించింది. దీంతో చాలా కాలం తర్వాత మరోసారి ఈ జోడీ తెరపై కనిపించబోతుందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇక 'కింగ్' సినిమాలో మరో స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కూడా కీలక పాత్రలో కనిపించనున్నట్లు ఇప్పటికే సమాచారం ఉంది. షారుఖ్, దీపికా కాంబినేషన్‌కు బాలీవుడ్‌లో ప్రత్యేక క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే.

# కొత్త జంట ముచ్చట్లు

అచ్చ తెలంగాణ మాండలికంతో కూడిన టైటిల్‌తో ప్రకటన రోజు నుంచే అందరి దృష్టిని ఆకర్షించిన సినిమా 'ఇదుపుకాయితం'. ప్రియదర్శి హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో తెలంగాణ జానపద గీతాల ద్వారా పేరు తెచ్చుకున్న నాగదుర్గ కథానాయికగా నటిస్తున్నది. వినోదం కలబోసిన ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఈ సినిమా నుంచి విడుదల చేసిన 'శ్రీలత..' సాంగ్ ప్రోమో అందరిని ఆకట్టుకుంది. కొత్తగా పెళ్లయిన జంట తాలూకు చిలిపి సరదాలు, అందమైన క్షణాల్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది.ప్రపంచ పటాలు పరిశీలించండి 'ఓ శ్రీలత శ్రీలత నువ్వు సిన్నబోకే నా శ్రీలత, ఈ శ్రీనివాసుడే నీ జత' అంటూ చక్కటి భావాలతో మెప్పించింది. ఈ నేపథ్యంలో పూర్తి పాటను ఈ నెల 11న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. సురేశ్ బొబ్బిలి ఈ పాటను స్వరపరిచారు. డిసెంబర్ తొలివారంలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, నిర్మాత: బన్నీ వాస్, రచన-దర్శకత్వం: వంశీ రెడ్డి దొండపాటి.




# గోల్డ్‌స్పాట్.. ఓ ఎమోషనల్ లవ్‌స్టోరీ

అభిషేక్, కాజల్ చౌదరి జంటగా నటిస్తున్న ఎమోషనల్ లవ్‌స్టోరీ 'గోల్డ్ స్పాట్'. వేణు కార్తికేయన్ దర్శకుడు. రవితేజ పచ్చిపాల నిర్మాత. సోమవారం ఈ సినిమా గ్లింప్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. తన స్నేహితుడు రామ్ గురించి హీరోయిన్ చెబుతుండంతో గ్లింప్స్ మొదలైంది. 'అమ్మను చిన్నప్పుడే తీసుకెళ్లిపోయిన ఆ దేవుడే, నాకు రామ్‌ను పరిచయం చేశాడు' అంటూ హీరోయిన్ చెప్పడం, ఆమె అతన్ని ఎంతగా ప్రేమిస్తున్నదో తెలియజేస్తున్నది. 'మనకు జీవితంలో ఎంతోమంది పరిచయమవుతుంటారు. కానీ ఒక్కరే జీవితంగా మారిపోతారు..' అంటూ హీరోయిన్ చెప్పే డైలాగ్ హార్ట్ టచింగ్‌గా ఉంది. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' ఫేం దుష్యంత్ కటికనేని ఈ చిత్రానికి కథ, కథనం, సంభాషణలను అందించడం విశేషం.



# యాక్షన్ మోడ్‌లో దేవరకొండ.. ఈ నెల 9న 'రణబాలి' టీజర్

అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ సినిమా షూటింగ్స్‌లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ప్రస్తుతం ఆయన రణబాలి, రౌడీ జనార్దన చిత్రాలు చేస్తున్న విషయం తెలిసిందే. 'రణబాలి' అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రష్మిక మందన్న కథానాయిక. రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. ఈ నెల 9న ఈ సినిమా టీజర్‌ని విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. విజయ్ దేవరకొండ నటిస్తున్న మరో ప్రతిష్టాత్మక చిత్రం 'రౌడీ జనార్దన' విషయానికొస్తే.. ఈ సినిమా ఎంట్రీ సీక్వెన్స్ కోసం ప్రస్తుతం భారీ సెట్స్ వేస్తున్నారట. ఈ సీక్వెన్స్‌లో విజయ్‌తో పాటు నలభైమంది ఫైటర్స్ కూడా భాగం కానున్నారని తెలిసింది. విజయ్ గెటప్ కూడా కొత్తగా ఉంటుందని తెలుస్తున్నది. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఈ సినిమాకు హైలైట్‌గా నిలువనున్నదని, ఆ ఎపిసోడ్‌లో విజయ్ ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తారని మేకర్స్ చెబుతున్నారు. సీనియర్ హీరో రాజశేఖర్ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దిల్‌రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డిసెంబర్‌లో సినిమా విడుదల కానున్నట్టు వినికిడి.



# జైపూర్ మండలం ఇందారం గ్రామంలో విచ్చలవిడిగా లారీల దొంగతనాలు

**లారీల్లోని బ్యాటరీలు, జాబులు, పానలు మాయం**

**భయాందోళనలో యజమానులు  గస్తీ పెంచాలని డిమాండ్**



**అర్జున సమాచారం చెన్నూర్  నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 8**

జైపూర్, సెప్టెంబర్ 8 జైపూర్ మండలం ఇందారం గ్రామంలో దొంగతనాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. గ్రామ శివారులో, రోడ్ల పక్కన నిలిపి ఉంచిన లారీలే లక్ష్యంగా దొంగల ముఠా రెచ్చిపోతోంది. లారీలలో అమర్చిన ఖరీదైన బ్యాటరీలు, జాబులు, పానలు సహా ఇతర విలువైన సామాగ్రిని రాత్రికి రాత్రే ఎత్తుకెళ్తున్నారు

**రాత్రి వేళల్లోనే చోరీలు**

గ్రామస్తులు, లారీ యజమానులు తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి వేళల్లో ఎవరూ లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు లారీల వద్దకు చేరుకుంటున్నారు. బ్యాటరీ బాక్సులను పగలగొట్టి బ్యాటరీలను, టైర్ల మార్పిడికి వాడే జాబులను, ఇతర ఇనుప సామాగ్రిని దొంగిలిస్తున్నారు. ఒక్కో బ్యాటరీ విలువ వేల రూపాయలు ఉండటంతో బాధితులకు భారీ నష్టం వాటిల్లుతోంది

**యజమానుల ఆవేదన**

వరుస చోరీలతో లారీ యజమానులు, డ్రైవర్లు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. “రాత్రి లారీ నిలిపితే ఉదయానికి బ్యాటరీ కనిపించడం లేదు. జాబులు, పానలు కూడా ఎత్తుకెళ్తున్నారు. ఇలా అయితే లారీలు నడపడం కష్టమవుతుంది” అని ఓ లారీ యజమాని ఆవేదన వ్యక్తం చేశారు

**పోలీసులకు ఫిర్యాదు**

ఇప్పటికే పలు లారీల్లో చోరీలు జరగడంతో బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో రాత్రిపూట పోలీసు గస్తీ ముమ్మరం చేయాలని, నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, లారీ యజమానులు డిమాండ్ చేస్తున్నారు. దొంగతనాల నివారణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నజరా పెట్టాలని వారు పోలీసు శాఖను కోరుతున్నారు.

# భీమారం మండలం లోని  ఉప సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్  :హక్కుల పోరాటంపై పోలీసుల ఉక్కుపాదం



**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 08:**

ఉప సర్పంచ్‌ల అధికారాలు, రాజ్యాంగ బద్ధమైన హక్కుల పరిరక్షణకై తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం పిలుపునిచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరకుండా, మంచిర్యాల జిల్లా భీమారం మండలంలో వివిద గ్రామాల  ఉప సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.   అరెస్టయిన వారిలో భీమారం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆకుల రవీందర్, ఉపాధ్యక్షుడు దుర్గం జనార్దన్, గౌరవ అధ్యక్షుడు (సలహాదారుడు) కామర నరేందర్  ఉన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తమ న్యాయబద్ధమైన హక్కులు మరియు అధికారాల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలిపేందుకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వం పోలీసులు ఉపయోగించి ముందస్తు అరెస్టులు చేయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని తీవ్రంగా ఖండించారు.

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 8::**

గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి.   జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపం నకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని,  ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ  తెలిపారు.గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో  ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని  అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్  నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు ష్ట్రజూ://జూశీశ్రీఱవజూశీఢ్ఖశ్రీ.ంజూశీశ్రీఱవ.స్త్రశీజ.ఱఅ అనే ంఙవ నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు.

# మా ఓట్లు మీకు కావాలి కానీ మా సమస్యలు పట్టవా? రిటైర్డ్ సింగరేణి కార్మికన్నల ప్రశ్న?

**అరుణ్ సమాచారం.    సింగరేణి కోల్ బెల్ట్ ప్రతినిధి**

**సెప్టెంబర్ 8**




ఆరు లక్షల మంది బొగ్గు గని రిటైర్డ్ కార్మికులు చాలీచాలని పెన్షన్తో అనేక ఇబ్బందులు పడుతున్నారని విషయం పాలకవర్గాలకు ఎన్నోసార్లు విన్నవించినప్పటికీ వాటి పరిష్కారం మాత్రం నేటికీ లభించలేదు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలోనైనా మా ఆరు లక్షల మంది చాలీచాలని పెన్షన్దారుల బతుకు ముచ్చట చర్చించాలని పరిష్కారం దిశగా చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని పార్టీల శాసనసభ్యులను మంత్రులను ఎప్పటికప్పుడు తమ సమస్యల గురించి విన్నవించడం జరుగుతూనే ఉందని ఈ సమావేశాలలోనైనా తమ గోడును పట్టించుకోని పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని పెన్షన్ సవరించాలని ప్రార్థిస్తున్నామని మంగళవారం బెల్లంపల్లి లో జరిగిన విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశంలో ఈ విషయం పైన చర్చించినట్టు రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు ప్రధానంగా అన్ని రకాల ధరలు విపరీతంగా పెరిగిన విషయం పాలకులకు తెలియంది కాదని వైద్య సౌకర్యం అంతంత మాత్రంగానే ఉండడంతో చావలేక బ్రతకలేక దిగిపోయిన కార్మికుల కుటుంబాలు మాటలతో చెప్పలేనంత కష్టాలకు నిత్యం గురవుతున్నారని అసెంబ్లీ పార్లమెంట్ స్థానిక సంస్థల ఓట్లప్పుడు ఈ ప్రాంతానికి వచ్చి కార్మికులు వీరులు శూరులు దేశానికి వన్నెతెస్తున్న గొప్ప చరిత్రకారులని పొగిడి ఓట్లు పొందిన తర్వాత మా ముఖాలు కూడా చూడడానికి తీరికలేనంత స్థాయిలో మా ప్రతినిధులు అందరి సంక్షేమాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు వేదికల మీద గొప్ప గొప్ప మాటలు చెప్తారు కానీ మిగతా సమయంలో ఈ కార్మికులు మీకు కనపడను కూడా కనపడటం లేదా అని బెల్లంపల్లి సమావేశంలో రిటైర్డ్ కార్మిక సంఘం నేతలు తమ ఆవేదనను వెలిబుచ్చారు ఇప్పటికైనా మెడికల్ సౌకర్యం కోసం ఎనిమిది లక్షలు గా ఉన్న రిటైర్డ్ కార్మికుల వైద్య సౌకర్య స్కీమును అధికారుల మాదిరిగా 25 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తాము పొందుతున్న పెన్షన్ను పెరిగిన ధరలకు అనుగుణంగా కరువు బత్యాన్ని పరిగణలోకి తీసుకొని సవరించేందుకు చొరవచూపాలని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఈ రిటైర్డ్ కార్మికుల ఇబ్బందులను తీర్చేందుకు అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాల్సిందిగా తమ వేదనను పరిష్కరించేందుకు చొరవచూపాల్సిందిగా రిటైర్డ్ కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ ఇక్కడి ఆసుపత్రులలో సరైన వైద్యం అందించేందుకు యాజమాన్యం కృషి చేయాలని చేయాలని నెల నెల కార్మికులకు అందిస్తున్న దీర్ఘకాలిక రోగాలకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని హైదరాబాదులో యాజమాన్యం కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సింగరేణి సూపర్ స్పెషాలిటీ నిర్మించి మంచి వైద్యాన్ని అందించేందుకు చర్యలు చేపట్టాలని 2017 నుండి గ్రాట్యూటీ పైన సీలింగ్ ఎత్తివేసి 20 లక్షలు చెల్లించేందుకు సర్కులర్ జారీ చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు రేపు బుధవారం శ్రీరాంపూర్ ఏరియా నస్పూర్ సింగరేణి గార్డెన్ లో దిగిపోయిన కార్మికుల ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని ఈ కార్యక్రమానికి రిటైర్డ్ కార్మికులు హాజరై తమ సమస్యలను తీర్చుకునేందుకు అవసరమైన ఉద్యమ కార్యాచరణను రూపొందించి భవిష్యత్తులో కార్మికుల అవసరాలను ఏ విధంగా పరిష్కరించుకోవాలని ముఖ్య ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని వెంకన్న పేర్కొన్నారు ఈ సమావేశంలో పేరాల రాయమల్లు భాష బోయిన పోతరాజు సదానందం రాజేందర్ బొడ్ల కృష్ణస్వామి బింగి.పోశం దాసు సదానందం అక్కల దుర్గయ్య దుబాసి వెంకటస్వామి బి రాజనర్సు ఎం లక్ష్మయ్య రామబ్రహ్మం పెద్దపల్లి లక్ష్మయ్య ఆర్ఎం సింగడే జె నాగేశ్వరరావు ఎం వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

**- మహిళలని చూడకుండా చిత్రహింసలకు గురి చేయడం సిగ్గు చేటు**

**- ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండ్లు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**







**అర్జున్ సమాచారం సెప్టెంబర్ 8. డెస్క్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలన లో అమలు చేయని 420 హామీలు, ఆరు గ్యారంటీల పై బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కి వినతి పత్రం అందజేసి మరియు మహిళా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసుల తీరును ఖండిస్తూ నిరసన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా భీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ లతో కలిసి పాల్గొని అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని విమర్శించారు.ఆడబిడ్డల వివాహాల కోసం కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించారని అన్నారు. విద్యార్థుల పైచదువుల కోసం రూ.5 లక్షల ఏటీఎం కార్డులు ఇస్తామని చెప్పిన హామీని కూడా అమలు చేయలేదన్నారు.మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి రాష్ట ప్రజలను, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఉపయోగించుకుని మోసం చేశారన్నారు.యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు కొత్త పరిశ్రమలు తీసుకురావడంలో, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు.పెద్దపల్లి పట్టణం మధ్యలో బస్సు డిపో నిర్మించడం వల్ల ప్రజలకు శబ్ద కాలుష్యంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, బస్సు డిపోను పట్టణానికి బయట ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.బస్టాండ్ సమీపంలోని ప్రాంతాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని, అక్కడ ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు లేదా జిల్లా కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశామని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పింఛన్లను రూ.1,000 నుంచి రూ.2,000కు పెంచడం, రోడ్ల నిర్మాణం, చెరువుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను చేపట్టామన్నారు,కాల్వశ్రీరాంపూర్‌లో సుమారు 950 ఇళ్ల నిర్మాణం, పెద్దపల్లిలో ఇళ్ల నిర్మాణంతో పాటు దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతమైన కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా బీఆర్ఎస్ నాయకులు వెనక్కి తగ్గబోరని  అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల తరఫున, మహిళల తరఫున నిరంతరం పోరాడుతూనే ఉంటారని స్పష్టం చేశారు...



Printed, Published and Owned by  LINGAM RAJAIAH,  and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published  at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208.  Editor: LINGAM RAJAIAH.   PRGI. No.  TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.